RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 155 పేజీలు - 08 శనివారం 02 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్



### తాగునీటి సమస్య రాకుండా చూడాలి

### చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా

### ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగితే 15 రోజుల్లో నివేదికలు

### హీట్ వేవ్‌పై 20 విభాగాలతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 01:** రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2026లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ 15 వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని **మిగతాది 2లో...**

## జూన్2 నాటికి జర్నలిస్టల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

### న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు

### ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు

### ఫ్యూచర్‌సిటీలో ఇవ్వడానికి సిఎంఅంగీకారం

### జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 01 :** అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

**మిగతాది 2లో...**




# భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

### 19 కిలోల సిలిండర్‌పై రూ.993 పెంపు

### హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై తీవ్ర భారం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 01:** పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇందనం సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చమురు నౌకలను దిగ్బందించారు. ఈ క్రమంలో కొరత అనివార్యంగా మారింది. ఈ క్రమంలో ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే 19 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, **మిగతాది 2లో...**

## నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

### పదో తరగతి ఉత్తీర్ణులకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్



**తొలి అక్షరం/విజయవాడ,మే 01:** ఏపీలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. **మిగతాది 2లో...**

# నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

### నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది

### దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్

### డ్రగ్స్ నియంతరణకు మరింత కఠిన చర్యలు

### డిజిపిగా సివి ఆనంద్ ప్రమాణస్వీకారం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 01:** తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ **మిగతాది 2లో...**



## పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

### పోలీస్ అధికారులకు హైకోర్టు నోటీసులు




**తొలి అక్షరం/హైదరాబాద్,మే 01:** ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టుధిక్కరణ కింద డీజీపీ సీవీ ఆనంద్, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌కు హైకోర్టు నోటీసులు **మిగతాది 2లో...**

# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు



### ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్టానికి పూర్వ వైభవం

### విద్యుత్ చార్జీలు పెంచలేదు..ఇకముందు పెంచబోం

### కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 'పేదల సేవ'లో సిఎం బాబు

**తొలి అక్షరం/విజయవాడ,మే 01:** రాష్ట్రాభివృద్ధి కోసం రాత్రిపగలు కష్టపడుతున్నామని, పేదల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి.. కష్టాన్ని మరిచిపోతున్నట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, ఏపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. **మిగతాది 2లో...**



## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

### ఆగివున్న లారీని వేగంగా ఢీకొన్న కారు

### ఆరుగురు అక్కడిక్కడే మృతి.

### .మరొకరి పరిస్థితి విషయం

### మృతులంతా యాదగిరిగుట్టు వెళ్లి వస్తుండగా ప్రమాదం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 01 :** శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. **2లో...**

# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం



### సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది

### 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు

### మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే

### మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 01 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయిాల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక **మిగతాది 2లో...**

# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)
సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్ధత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం




ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

(మొదటి పేజీ తరువాయి)
బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సీవీ ఆనంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చడం కోసం పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ పోలీస్‌గా గుర్తింపు పొందిందని.. బ్రాండ్ ఇమేజ్ సాధించిందని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలు కాపాడటంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సూచించారు. కేసుల దర్యాప్తులో టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డీజీపీ తెలిపారు. గతంలో కంటే ఇప్పుడు నేరాల్లో మార్పులు వచ్చాయని, ప్రస్తుతం సైబర్ నేరాలు భారీగా పెరిగాయన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయడంలో జిల్లా ఎస్పీల పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ సమస్య ఇప్పుడు సమాజంలో విస్తరించిందని.. దాన్ని అరికట్టడం కోసం ఈగిల్, నార్కోటిక్స్ సెల్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు టాప్ ప్రయారిటీ ఇస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేయబోతున్నట్లు సీవీ ఆనంద్ ప్రకటించారు. మహిళల సేఫ్టీ, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలు వ్యవస్థీకృత నేరాలుగా మారాయని.. వీటిపై ప్రత్యేక దృష్టి పెడతామని డీజీపీ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే ప్రమాదాలపై కూడా పోలీసు శాఖ మరింత దృష్టి సారిస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖలో పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నక్సలైట్ల నిర్మూలన కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్, సరైన విధంగా పోలీస్ శాఖలో వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని.. రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్‌లో మార్పులు తీసుకొస్తామని డీజీపీ తెలిపారు. పోలీస్ శాఖలో అధికారులు.. సంప్రదాయాలు, మర్యాదలు మరచిపోతున్నారని సీవీ ఆనంద్ అన్నారు. వాటిని గుర్తు చేసి, అధికారులు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేర దర్యాప్తులో సీసీ కెమెరాలపై మాత్రమే ఆధారపడటం సరికాదని.. సీన్ ఆఫ్ అఫెన్స్‌లో దొరికిన ఆధారాలతోనే కేసులను ఛేదించే పాత పద్ధతులను మళ్లీ తీసుకొస్తామని స్పష్టం చేశారు. గోవధపై పోలీసులే చర్యలు తీసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులు రోడ్లపైకి రావొద్దని సీవీ ఆనంద్ హెచ్చరించారు.

1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు.

2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

# హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)
, ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై 20 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ -2026 ను రూపొందించాయని ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్ -2026ను మంత్రిగారు విడుదల చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ 45 రోజుల్లో రాష్ట్రంలో గ్రామీణ పట్టణప్రాంతాల్లో ఎక్కడకూడా త్రాగునీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని రోజుకు 14 గంటలు ఫిల్లింగ్ చేసి 15వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్నిశాఖలు ముఖ్యంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ ,హెల్త్ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అధికారులను ఆదేశించారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నల్గొండ మంచిర్యాల సూర్యాపేట పెద్దపల్లి జగిత్యాల ఖమ్మం వరంగల్ కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఆడుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారని అందువల్ల ఆయా ప్రాంతాలలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ , రెవెన్యూ విభాగాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ౖ÷ర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## జూన్2 నాటికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు.హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసు కున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాల కు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్‌వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

(మొదటి పేజీ తరువాయి)
ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు వంటి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.993 పెంచింది. ఈ పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ రేటు రూ.3,315కు చేరింది. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.3,071కి చేరుకుంది. ఢిల్లీలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర గతంలో రూ. 2,078.50 ఉండేది. అదేవిధంగా, ముంబైలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.2,031 నుంచి రూ. 3,024కు పెరిగింది. ఇక 5 కిలోల సిలిండర్ ధర రూ.914.50కి పెరిగింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను మూడుసార్లు పెంచింది కేంద్రం. మొదట మార్చిలో రూ.144 పెరగగా, ఏప్రిల్ 1న దాదాపు రూ.200 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా ఇబ్బందులు, పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు వంటి అంశాలు ఈ పెంపునకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగినా.. గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో సాధారణ ప్రజలకు కొంత ఊరట లభించింది. గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు కూడా యథాతథంగా ఉన్నాయి. మరోవైపు, విమానయాన రంగానికి పెద్ద ఊరటనిస్తూ దేశీయ విమానయాన సంస్థలకు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల్లోనూ కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)
లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయి, నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీసారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు. మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరంతా యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

# పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

(మొదటి పేజీ తరువాయి)
ఇచ్చింది. పెండింగ్ చలాన్‌లు ఉంటే వాహనాలు సీజ్ చేయొద్దని ఈ ఏడాది జనవరి 20న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఏప్రిల్ 9న మల్లికార్జున అనే వ్యక్తి బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించారని ఆరోపిస్తూ కోర్టుధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హోంశాఖ సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్‌లను ప్రతివాదులుగా పిటిషనర్ చేర్చారు. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విజయ్ గోపాల్.. హైకోర్టు ఉత్తర్వులను పోలీసులు అమలు చేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాహనం ఆర్సీ బుక్‌ను చూపించినా ట్రాఫిక్ పోలీసులు అంగీకరించడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 19కి హైకోర్టు వాయిదా వేసింది.

# నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి) గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు.ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం మేర మెరుగుపడిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని కొనియాడారు. మెగా పేరెంట్-టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పవన్ పేర్కొన్నారు. గత ఏడాది 72.8 శాతంగా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 78.39 శాతానికి పెరగడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ విజయం వెనుక అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు

(మొదటి పేజీ తరువాయి)
పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు.. బాధ్యతగా భావిస్తున్నామని చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. కార్మికుల కోసం లేబర్ అడ్డా నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్ అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. పని ఉంటే పనికెళ్తారు.. లేని రోజు లేబర్ అడ్డాల్లో నైపుణ్యం పెంచుకుంటారు. తొలి దశలో లేబర్ అడ్డాలు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ప్రస్తుతం మళ్లీ వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. 2027లో గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేస్తాం. ఆ తర్వాత కృష్ణా నదికి అనుసంధానిస్తాం. డిసెంబర్ నాటికి బందర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్-మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోంది. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఇప్పటి వరకు పెంచలేదు. ఎన్నికలయ్యే వరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం విధించిన ట్రూఅప్ ఛార్జీలను ట్రూడౌన్ చేశాం. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. ఇకపై ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలనే అడుగుతా. ఎమ్మెల్యే పనితీరు సరిగా లేకుంటే.. వారికి ఇంకొక ఛాన్స్ ఉండదు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. శ్రీసిటీ, తిరుపతి, అమరావతిలో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యం. నేర ప్రవృత్తి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారు. వైకాపా అధినేతకు మానసిక సమస్య ఉంది. ఒకసారి అవకాశమిస్తే అందర్నీ మోసం, నాశనం చేశారు. ప్రజావేదికను నిర్మిస్తే.. రెండు గంటల్లో కూల్చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. అమరావతిని శ్మశానం అని ప్రచారం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే.. రైతులు బంగారం పండించేవారు. నీటి ఎద్దడి ఉండేది కాదు. గొడ్డలి పార్టీకి మద్దతిచ్చేవారు ఒకసారి ఆలోచించుకోండి. బాబాయిని హత్య చేసి గుండెపోటు అన్నారు. మరుసటి రోజు నా చేతిలో కత్తి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని 'సాక్షి'లో రాశారు. విపక్షంలో ఉండేది వైకాపా కాదు.. గొడ్డలి పార్టీ అని చంద్రబాబు అన్నారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ కాదని.. కోడికత్తి, గొడ్డలి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. జగన్‌కు మానసిక సమస్య ఉందని సెటైర్లు గుప్పించారు. ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని.. అలా చేయడమే ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఆయన మానసిక పరిస్థితి అందరినీ మోసం చేయడమేనని.. ఆ తర్వాత మాట మార్చడమే పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. 2019లో అధికారంలోకి వచ్చిన తొలి సమావేశంలోనే ప్రజావేదికను కూల్చేశారని ధ్వజమెత్తారు. రెండేళ్లు కష్టపడి కడితే.. రెండు గంటల్లోనే దానిని కూల్చేశారని మండిపడ్డారు. అమరావతి రాజధాని కావడంతో స్థానిక రైతుల దశా దిశ మారిపోయిందని చెప్పుకొచ్చారు.

# నేడు బోడుప్పల్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

- కొత్త సర్వీసుల అనుసంధానం కోసమే సహకరించండి
- బోడుప్పల్ ఏఈ వేణుగోపాల్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),మే1:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలకు విద్యుత్ శాఖ హెచ్చరిక జారీ చేసింది. నేడు (శనివారం) మే 2న వివిధ అభివృద్ధి పనుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని బోడుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ ఎన్. వేణుగోపాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. **నిలిపివేతకు ప్రధాన కారణం:** ప్రాంతీయ సబ్-స్టేషన్ల పరిధిలో కొత్త సర్వీసుల కనెక్షన్లు ఇవ్వడం అత్యవసర డీసీ పనుల కారణంగా ఈ పవర్ కట్ చేపడుతున్నట్లు ఆయన వివరించారు. **అంతరాయం కలిగే సమయాలు - ప్రాంతాలు: ఉదయం 11 నుండి 11.30 వరకు:** ఇందిరానగర్ సబ్-స్టేషన్ (వివేకానంద ఫీడర్) కింద ఉన్న మణికంఠ నగర్, వివేకానంద నగర్,శ్రీ లక్ష్మి నగర్,లెక్చరర్స్ కాలనీ, ఐఐసిటి కాలనీ,భీమ్ రెడ్డి కాలనీ,అశోక నగర్,గ్రీన్ సిటీ కాలనీ,అన్నాపురి కాలనీ. **సాయంత్రం 4 నుండి 4.30 వరకు:** బోడుప్పల్ సబ్-స్టేషన్ (ఇందిరానగర్ ఫీడర్) పరిధిలోని శ్రీ సాయి భవానీ నగర్,సాయి రామ్ నగర్, శ్రీనివాస కాలనీ, ఎస్సీ బస్తీ,ఆనంద్ నగర్,బొమ్మక్ బ్రదర్స్ కాలనీ, బృందావన్ కాలనీ,ఈస్ట్,వెస్ట్ హనుమాన్ నగర్. అరగంట పాటు జరిగే ఈ విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని, పనులు పూర్తయిన వెంటనే సరఫరా పునరుద్ధరిస్తామని ఏఈ వేణుగోపాల్ స్పష్టం చేశారు.

# విద్యుత్ కార్మిక పోరాటానికి 'శ్రమశక్తి' గుర్తింపు

- ఐఎన్టీయూసీ-327 జిల్లా నేతలకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాలు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం), మే1:** కార్మిక సంక్షేమమే ధ్యేయంగా, హక్కుల సాధనే లక్ష్యంగా విద్యుత్ రంగంలో అలుపెరగని పోరాటం చేస్తున్న ముగ్గురు కార్మిక నేతలను రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత 'శ్రమశక్తి' పురస్కారాలతో గౌరవించింది. కార్మిక దినోత్సవం (మేడే) పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మకమైన 'శ్రమశక్తి అవార్డులకు' మహబూబాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు ఐఎన్టీయూసీ-327 యూనియన్ నేతలు ఎంపికయ్యారు. విద్యుత్ రంగంలో కార్మికుల సంక్షేమం కోసం వారు చేస్తున్న నిరంతర కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం ఈ గౌరవాన్ని అందించింది. **అవార్డు గ్రహీతలు వీరే: షేక్ పాషా:** ఐఎన్టీయూసీ - 327 యూనియన్ మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. **పసుపులేటి మధు: జిల్లా ఉపాధ్యక్షులు. పందు నాగరాజు: తొర్రూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్.** విద్యుత్ రంగంలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు ఈ ముగ్గురు నేతలు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారు. క్షేత్రస్థాయిలో కార్మికుల సంక్షేమాన్ని కాపాడటంలో వారు చూపిన చొరవను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఈ ఏడాది మే-డే సందర్భంగా వారికి రాష్ట్రస్థాయి శ్రమశక్తి పురస్కారాలను ప్రధానం చేసింది. విద్యుత్ కార్మికుల హక్కుల పోరాటంలో మా కృషిని గుర్తించి ఈ పురస్కారాన్ని అందించిన ప్రభుత్వానికి, మాపై నమ్మకంతో సహకరించిన ప్రతి ఒక్కరికీ, యూనియన్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు.- **పురస్కార గ్రహీతలు** జిల్లాకు చెందిన ముగ్గురు నాయకులకు రాష్ట్రస్థాయి అవార్డులు దక్కడంపై తోటి కార్మికులు, రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్టాపన

- హాజరైన చల్లా నర్సింహా రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే1:** జిల్లాలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన అనంతరం చల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ..గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం తనవంతు సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కవితా బాల్ రెడ్డి, శ్రీశైలం, నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.వీరితో పాటు హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, విజయవర్ధన్ రెడ్డి, మురళి గౌడ్, సుభాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పరశురామ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది.

# మహిళలపై హింసను నివారించడమే లక్ష్యం

- మహిళల భద్రత అందరి బాధ్యత
- షీటీమ్ ఎస్సై లక్ష్మణ్
- చుంచుపల్లిలో షీటీమ్స్ అవగాహన సదస్సు










**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే1:** మహిళల భద్రత, రక్షణపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర మహిళా భద్రత విభాగం ఆదేశాల మేరకు చుంచుపల్లి మండలంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా షీ టీమ్స్ ఎఎచ్టియూ బృందాలు సంయుక్తంగా చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, బైపాస్ రోడ్డు ఏరియాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాయి. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ.. సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసను నివారించడంలో స్థానిక నాయకత్వం, ప్రజల బాధ్యత ఎంతో ఉందన్నారు.బాధితులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'స్పందన' వంటి వ్యవస్థలను ఎలా బలోపేతం చేయాలో వివరించారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని నేరాల నివారణలో స్థానిక ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం నుండి అంబికా, షి టీమ్ ఏఎస్సై నాగయ్య, పీసీ రాంబాబు, బైపాస్ రోడ్డు ప్రాంతంలో ఉప సర్పంచ్ విద్యాసాగర్, వాసిరెడ్డి మురళి (ఉప సర్పంచ్), వార్డు మెంబర్లు గజ్జెల్లి కృష్ణకుమారి (1వ వార్డు), తాడిపల్లి రజిత రమ్య (6వ వార్డు), బాదావత్ రాంబాబు (11వ వార్డు), నవలూరి మంగతాయారు (12వ వార్డు), సిపిఐ కార్యకర్తలు, చుంచుపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరితో పాటు వార్డు లీడర్లు హరిత (27వ వార్డు), రాజు (14వ వార్డు), వార్డు మెంబర్లు మాలోత్ శంకరి (8వ వార్డు), భూక్యా సీతారాం (7వ వార్డు), ఎర్రి రూపాదేవి (5వ వార్డు), భాగం నాగమణి (4వ వార్డు),పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ బ్రాండ్ నేమ్.. వారసత్వ యుద్ధం

- కుటుంబ పోరు నుంచి కొత్త 'పోరు' దాకా
- కవిత 'టీఆర్ఎస్' వెనుక అసలు కథ ఇదేనా?
- విశ్లేషణ: డా. జితేందర్ రావు తనుగుల (సీనియర్ జర్నలిస్టు)



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే1:** తెలంగాణ రాజకీయాల్లో మరో పెనుతుపాను మొదలైంది.కల్వకుంట్ల కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ఆవిర్భావం కేవలం ఒక కొత్త పార్టీ ప్రకటన మాత్రమే కాదు ఇది గులాబీ కోటలో ముదిరిన కుటుంబ కలహాల పర్యవసానం ప్రాంతీయ భావజాలాన్ని అడ్డం పెట్టుకుని,అధికార, ప్రతిపక్ష సమీకరణాలను తలకిందులు చేసేందుకు సిద్ధమైన ఒక లోతైన రాజకీయ వ్యూహం. **సిద్ధాంతం క్షీణించి.. అసమ్మతి జ్వలించి:** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)లో చోటుచేసుకున్న పరిణామాలు కేవలం వ్యక్తిగత విభేదాలు కావు. ఉద్యమ కాలం నాటి సిద్ధాంత బలం, అధికారంలోకి వచ్చాక క్రమంగా కనుమరుగైందనే ఆవేదన కేడర్‌లో ఉంది. నాయకత్వం అంతా ఒకే చోట కేంద్రీకృతమవ్వడంపై వెల్లువెత్తిన అసంతృప్తికి, కవిత సస్పెన్షన్ ఒక సాకుగా మారింది.పార్టీని వీడటం అంటే కేవలం బయటకు రావడం కాదు తనకంటూ ఒక స్వతంత్ర రాజకీయ అస్తిత్వాన్ని నిర్మించుకునే సాహసోపేత యత్నంగా దీనిని చూడాలి. **టీఆర్ఎస్ బ్రాండ్ నేమ్.. వారసత్వ యుద్ధం:** పాత పేరు టీఆర్ఎస్ ను తిరిగి స్వీకరించడం వెనుక పెద్ద స్కెచ్చే ఉంది.తెలంగాణ సెంటిమెంట్‌కు మారుపేరుగా నిలిచిన ఈ పేరుతో, ప్రజల భావోద్వేగాలను మళ్లీ రగిలించవచ్చునేది కవిత వ్యూహం.ఇది ఒక రకంగా వారసత్వంపై హక్కు పోరాటం.ఉద్యమ కాలం నాటి అనుబంధాన్ని క్యాష్ చేసుకుంటూ, తెలంగాణ రాజకీయ బ్రాండ్‌ను తన ఖాతాలో వేసుకునేందుకు చేస్తున్న మైండ్ గేమ్ ఇది. **త్రిముఖ వ్యూహం..కవిత ప్లాన్ ఇదే:** కవిత తన రాజకీయ అడుగులను మూడు వైపుల నుంచి వేస్తున్నారు. **కాంగ్రెస్‌పై:** పాలనా వైఫల్యాలను ఎండగట్టడం. **బిఆర్ఎస్‌పై:** అవినీతి, కుటుంబ ఆధిపత్యం అనే ఆరోపణలతో దాడి చేయడం. **బిజెపిపై:** ప్రాంతీయ స్వాభిమానం పేరిట అడ్డుకోవడం.ఈ మల్టీ ఫ్రంట్ వార్ ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో తాను 'సెంటర్ ఆఫ్ అట్రాక్షన్'గా నిలవాలన్నది ఆమె లక్ష్యం. **ఓటు బ్యాంకులో ప్రకంపనలు తప్పవా?:** ఈ కొత్త పార్టీ కేవలం ఓట్లను చీల్చడానికే పరిమితం కాకపోవచ్చు.మహిళా ఓటర్లు, ఉద్యమకారులు, పాత టీఆర్ఎస్ భావజాలాన్ని ఇష్టపడే గ్రామీణ ఓటర్లు కవిత వైపు మళ్లితే..రాష్ట్రంలో సామాజిక సమీకరణాలు ఒక్కసారిగా మారిపోతాయి. కాంగ్రెస్‌కు ఇప్పుడు లాభంలా అనిపించినా, దీర్ఘకాలంలో ఇది ఆ పార్టీకి కూడా ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. **సవాళ్లు - వాస్తవాలు:** భావజాలం ఉంటే సరిపోదు అది ఓట్లుగా మారాలి. గ్రామ స్థాయి వరకు పార్టీ నిర్మాణం, విశ్వసనీయత సాధించడం, బలమైన రెండో స్థాయి నాయకత్వాన్ని తయారు చేసుకోవడం కవిత ముందున్న అతిపెద్ద సవాళ్లు.ఇది నిజమైన రాజకీయ ప్రత్యామ్నాయమా? లేక కుటుంబ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయమా? అన్నది కాలమే నిర్ణయించాలి.తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు ఒక అగ్ని పరీక్షను ఎదుర్కొంటున్నాయి. వారసత్వ రాజకీయాల పట్ల ప్రజల వైఖరి ఏంటి? తెలంగాణ ఉద్యమ సిద్ధాంతాలకు మళ్లీ కాలం చెల్లుతుందా? అన్న ప్రశ్నలకు ప్రజల తీర్పుతోనే సమాధానం దొరుకుతుంది.

# మేడే అమరుల స్ఫూర్తితో పోరాడాలి

## రామన్నపేట మండలంలో ఘనంగా సిపిఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



**తొలి అక్షరం/రామన్నపేట మే 1:** చికాగో అమరుల స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం అవలబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జండా ఆవిష్కరణ, ర్యాలీలు నిర్వహించి ఎర్ర చొక్కాలు ధరించి ఉత్సాహపూరితంగా మే డే ఉత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ అధిక పని గంటల భారాన్ని తగ్గించి కార్మికుల శ్రమను దోచుకుంటున్న విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగస్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా మేడే ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని. కార్మికులు లేనిదే ప్రగతి లేదని కార్మికుల శ్రమను దోచుకుంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దానికి కొమ్ముగాస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించి హక్కులను సాధించాలని, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాశి నాలుగు లేబర్ కోట్ల రూపంలో నూతన విధానాన్ని తీసుకొచ్చి కార్పొరేట్లకు తివాచీ పరుస్తుందని అన్నారు. జాతి సంపదను ఆదాని అంబానీ అమెరికాకు తాకట్టు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతుందని హెద్దేవా చేశారు. పోరాటాల ద్వారానే దోపిడీ విధానానికి చరమగీతం పాడాలని మేడే స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు మనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు, నాయకులు గాదె నరేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, మీర్ ఖాజా అలీ,బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, వేముల సైదులు, ఎండి రషీద్,తొలుపులూరి శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్,అప్పం సురేందర్,మేడి ముకుంద, పల్లె సత్యం, బావండ్లపల్లి సత్యం, బోళ్ల వెంకన్న, ఆముద ఆంజనేయులు,పాలం అంజయ్య, కుందూరు వెంకటేష్, తరీగొప్పుల వెంకట్ రెడ్డి,పెండెం బ్రాహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తి.. కార్మిక హక్కుల కోసం మరోసారి గళమెత్తిన సిపిఎం



**తొలి అక్షరం/ఏన్కూర్ మే 1:** 140వ మేడే సందర్భంగా ఏన్కూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించిన అనంతరం పలువురు నాయకులు కార్మికుల హక్కులపై ప్రసంగించారు. అనంతరం సిఐటియు కార్యాలయంలో కూడా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దంతమైన నాగేశ్వరరావు మాట్లాడుతూ, 140 సంవత్సరాల క్రితం కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం చేసిన పోరాటం చారిత్రాత్మకమని తెలిపారు. ఆ పోరాటంలో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయి సాధించిన హక్కులను ఈనాడు కేంద్ర ప్రభుత్వం తిరిగి బలహీనపరచాలని చూస్తోందని విమర్శించారు. ముఖ్యంగా పని గంటలను 12 గంటలకు పెంచే ప్రయత్నాలు కార్మికులపై అదనపు భారాన్ని మోపుతాయని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకుడు బాలాజీ మాట్లాడుతూ, కార్మిక వర్గం ఐక్యతతోనే హక్కులను కాపాడుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యులు బుచ్చల వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, నాగుల మేర లక్ష్మీ నాయక్, చంటి తదితరులు పాల్గొన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన రామాలయం కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి వాస్తవ్యులు నాలం వెంకటేశ్వర్లు -భాగ్యలక్ష్మి ల కుమారుడు రాజు -లక్ష్మి ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ సోసైటీ అధ్యక్షులు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి,వజ్రాల వెంకట్ రెడ్డి,ముఫ్వా వెంకటేష్ రెడ్డి, బండి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

- బిఆర్‌యస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య



**తొలి అక్షరం/నెక్కొండ మే 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు నాళం వెంకటేశ్వర్లు భాగ్యలక్ష్మిల కుమారుడు రాజు-లక్ష్మి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బి ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మండల నాయకులు బొల్లెబోయిన వీరస్వామి,కారింగుల సురేష్ గౌడ్,వాగ్య నాయక్,ఈదునూరి వెంకన్న,పోడిశెట్టి సత్యం,దేవానబోయిన వీరభద్రం,గుండ్రపల్లి మాజీ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వర్ రావు,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పనికరలో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



**తొలి అక్షరం/నెక్కొండ మే 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పనికర గ్రామంలో వెలసిన ప్రాచీన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవానికి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. సాయంత్రం గ్రామస్తులు సంప్రదాయ ఎడ్ల బండ్లతో గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామివారికి విశేష సేవలు సమర్పించారు. అనంతరం రాత్రివేళ స్వామివారిని గ్రామ వీధులలో ఘనంగా ఊరేగించగా, భక్తులు హారతులు పట్టి భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసి, స్వామివారి ఆశీస్సులతో గ్రామం శ్రేయస్సు, శాంతి కలగాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా ముగియడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

# కల్లుగీత కార్మికునికి తీవ్ర గాయాలు



**తొలి అక్షరం/రామన్నపేట మే 1:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన భీమగోని వెంకటేశం గౌడ్ తండ్రి యాదయ్య వయసు 48 సంవత్సరాలు కల్లు గీత కార్మికుడు సాయంత్రం 4 గం,, ల సమయం లో తాటి చెట్టు నుండి కింద పడడం జరిగింది అతనికి కాళ్ళు నడుముకు తీవ్ర గాయాలు కాగా చుట్టుపక్కల ఉన్న మేకలు కాసేవారు చూసి రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తీసుకురాగ నల్లగొండకు తరలించమని సూచించగ వెంటనే నల్గొండ ఆసుపత్రి కి తరలించారు.

# నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

- మండల అధ్యక్షులు లావుద్యా తిరుమల్




**తొలి అక్షరం/నెక్కొండ మే 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి గ్రామంలో గుమ్మడి మాధవి - లోకానాథం వారి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వారి ఇంటిగృహప్రవేశం కార్యక్రమంనికి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, గ్రామ సర్పంచ్ బండారుపల్లి వినాయకుమారి-శ్రీనివాసరావు గ్రామ ఉప సర్పంచ్ పెండ్లి రవి ,గ్రామ ఉపాధ్యక్షులు పొనుగోటి సురేష్‌లు పాల్గొన్నారు.

# నర్సంపేట సిటిజన్ క్లబ్‌లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/నెక్కొండ మే 1:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని సిటిజన్ క్లబ్ లో ఎమ్మెల్యే మాధవ రెడ్డి చేతుల మీదుగా చిన్న కొర్పుల్ గ్రామానికి చెందిన చిరబోయిన రేణుక, పున్నం పద్మ లు కళ్యాణలక్ష్మి చెక్కులను అందుకోవడం జరిగింది. గౌడ కులస్తులకు కాటమయ్యకిట్లను, అందుకున్న చిన్న కొర్పోల్ గ్రామ గౌడ సంఘ సభ్యులు గంగపురి చంద్రమౌళి గౌడ్, చింతల ఏకాంబరం గౌడ్,గంగపురి రవి గౌడ్, మాదాటి ఐలయ్య గౌడ్,ఈ కార్యక్రమంలో చింతల వేణుగోపాల్ గౌడ్, గ్రామ సర్పంచ్ బానోతు అనిత- బద్రు నాయక్, కొయ్యడ ఐలయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**తొలి అక్షరం/కొడకండ్ల మే 1:** మండల పరిధిలోని రేగుల గ్రామంలో ముదిరాజ్ యువజన సంఘం 6వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సంఘం యొక్క నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షులుగా బల్ల సందీప్, ఉపాధ్యక్షులుగా మాంకాలి యాకన్న బాధ్యతలు చేపట్టారు. గత ఆరేళ్లుగా సంఘం అభివృద్ధికి, ఐక్యతకు నిరంతరం కృషి చేసిన పాత కార్యవర్గ సభ్యులను ఈ సందర్భంగా గ్రామస్తులు, యువత ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ అధ్యక్షులు బల్ల యాకయ్య, మాజీ ఉపాధ్యక్షులు మాంకాలి సోమన్న మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం యువతను ఉత్సాహపరుస్తూ సంఘాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కేవలం సంఘం సంక్షేమమే కాకుండా, గ్రామస్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలుస్తామని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి రేగుల ముదిరాజ్ యువజన సంఘం అభివృద్ధికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగస్త్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో నేడు రథోత్సవం

**తొలి అక్షరం/ప్రొద్దుటూరు మే 01:**-శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో నేడు రథోత్సవం సందర్భంగా దేవస్థాన చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆహ్వానం మేరకు టెంకాయ కొట్టి భక్తులతో పాటి రథాన్ని లాగిన నాయకులు నంద్యాల కొండారెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, దేవస్థానం చైర్మన్ వంగల నారాయణరెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి,దేవస్థానం ఇ.ఒ రమణ,పాలకమండలి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# సిఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**తొలి అక్షరం/రామన్నపేట మే 1:** రామన్నపేట మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సొమ్ములు మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని, శ్రమకు తగ్గ వేతనాలు అందించాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు ఆశా అంగన్వాడి హమాలి ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ తదితర యూనియన్ నాయకులు గ్రామ గ్రామాన సిఐటియు జెండాల ఆవిష్కరించి మేడే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, నాయకులు అప్పం సురేందర్,గాదెకృష్ణ,వంగాల మారయ్య, పల్లె సత్యం,జంపాల రమేష్,రాసాల రమేష్,గోల్లూరి నాగరాజు, బుడ్డ ప్రసాద్,గొరిగే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ ప్రాంగణంలో మే డే కార్యక్రమం

- కార్మికులకు న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు
- హాజరైన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి కం మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి.సబిత







**తొలి అక్షరం/రామన్నపేట మే 1:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణం రామన్నపేట కేంద్రంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సీనియర్ సివిల్ జడ్జి కం రామన్నపేట మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.సబిత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, ఉచిత న్యాయ సహాయం ప్రాముఖ్యత, మరియు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూలీలు మరియు రోజువారీ వేతన కార్మికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని, వాటిపై సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులకు తగిన సూచనలు చేయడమైనది. కార్మికులు తెలియజేసిన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ లు కునూరు శ్రీనివాస్, యదాసు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ ఎం.రమేష్, మార్కెట్ డైరెక్టర్ జి. నాగేందర్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కూలీలు మరియు రోజువారీ వేతన కార్మికులు పాల్గొన్నారు.

# వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో బుద్ధ పూర్ణిమ వేడుకలు

- బుద్ధ పూర్ణిమ సందర్భంగా బుద్ధుని ఆశయాలు ఆదర్శం వాత్సల్య గ్రూప్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్



**తొలి అక్షరం/రామన్నపేట మే 1:** బుద్ధ పూర్ణిమ సందర్భంగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, అహింస, మానవత్వం మార్గాన్ని చూపిన మహామానవుడు గౌతమ బుద్ధుని బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. బుద్ధుడు చూపిన దయ, కరుణ, సహనం, సమానత్వ భావనలు ప్రతి మనిషి ఆచరించాల్సిన గొప్ప జీవన సూత్రాలని అన్నారు. బుద్ధ పూర్ణిమ మనకు శాంతి, సత్యం, ధర్మం మార్గంలో నడవాలని గుర్తుచేసే పవిత్ర దినమని తెలిపారు. విద్యార్థులు బుద్ధుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జ్ఞానం, క్రమశిక్షణ, మానవత్వంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు సమాజ నిర్మాణానికి శాశ్వత మార్గదర్శకాలని అన్నారు. బుద్ధుడు చెప్పిన శాంతి, అహింస, సమానత్వం, మానవసేవ వంటి విలువలు నేటి యువతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా ప్రతి ఒక్కరూ బుద్ధుని ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. విద్యతో పాటు మంచి విలువలు అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా వాత్సల్య గ్రూప్ యాజమాన్యం అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బందికి బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. జై భీమ్! జై బుద్ధం! అంటూ నినాదాలు చేశారు. వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ మొగిలిచర్ల ప్రదీప్, ప్రిన్సిపల్ బి. వి. రెడ్డి, ఎకాడమిక్ ఇంచార్జ్ సురేష్, వాత్సల్య ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ భవాని, అసిస్టెంట్ ప్రొఫెసర్ నరేందర్, రామాంజనేయులు, సునీల్, స్రవంతి, వెంకటేశ్వర్లు, నర్మదా, రేఖ, అనూష, పరమేశ్వరి, రచన, హేమలత, ఉమా మహేష్, గుమ్మిడెల్లి రమేష్ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట మే 1:** రామన్నపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ ముందు ఉన్న సిపిఐ పట్టణ కమిటీ జెండాను సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ,సివిల్ సప్లై హమాలీ యూనియన్ జెండాను గోరిగ శంకరయ్య,శివరాత్రి సమ్మయ్య,తాపీ మేస్త్రి వర్కర్స్ యూనియన్ జెండాను దుర్యోధన్, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రామన్నపేట బ్రాంచ్ నందు జె రాణి,కొమ్మాయిగూడెం గ్రామంలో లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ జెండాను బత్తుల సత్తయ్య,గోపగోని అశోక్ గౌడ్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ మాట్లాడుతూ చికాగో నగరంలో పుట్టిన కార్మిక సంఘం ఏఐటీయూసీ అని,కార్మికుల హక్కుల కోసం అవసరాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి సాధించినటువంటి యూనియన్ ఎఐటియుసి అని, సమాజాభివృద్ధికి కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని కార్మికుల హక్కులను కాపాడాలని వారికి తగిన గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు.దేశంలో వివిధ సంఘాలను నిర్మించి వారి హక్కుల కోసం పోరాడి,కార్మికుల 16 గంటల పని దినాన్ని ఎనిమిది గంటల పని దినానికి ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాన్ని చేసినటువంటి సంఘం ఏఐటీయూసీ అని,అనేకమంది కార్మికుల రక్తంలో తడిసిన జెండా ఎర్రజెండా అని అన్నారు.దేశ అభివృద్ధికి కార్మికుల శ్రమ బలమని ప్రతి నిర్మాణంలో కార్మికుల చెమట దాగి ఉంటుందని కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని కాంక్షిస్తూ బాల కార్మికత్వాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని అన్నారు.సీనియర్ నాయకులు గంగాపురం యాదయ్య,ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, భగవంతు,జగన్నాథ పంతులు, వీరమల్ల ముత్తయ్య,సంగిశెట్టి పాండు,రచ్చ దయాకర్, నంగునూరు యాదయ్య, దండుగుల రాములు,కళ్లెం యాదయ్య,సుదర్శన్, ఊట్కూరి కృష్ణ,కొమ్ము రామలింగయ్య, సతీష్,శ్రీనివాస్, షాజియా,సుశీల,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల జేఏసీ ఒక్క రోజు నిరసన దీక్షకు అనుమతి కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదను కలిసి వినతి పత్రం అందజేత

**తెలంగాణ ఉద్యోగుల జాక్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో మే 5న నిరసన దీక్ష**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,జనరల్ సెక్రటరీ ఏలూరు శ్రీనివాసరావు ల పిలుపుమేరకు,ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మే 5న జరప తలపెట్టిన ఉద్యోగుల జేఏసీ ఒక్క రోజు నిరసన దీక్షకు అనుమతి ఇవ్వాల్సిందిగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ను కలిసి వినతి పత్రం అందజేశారు.ప్రధానంగా నాలుగు డిమాండ్లను జూన్ రెండు లోపు పిఆర్సి ని అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను ఒకేసారి చెల్లించాలని,హెల్త్ కార్డులను వెంటనే అమలు చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి కోరారు.అలాగే 01.04.2004 కు ముందు నోటిఫికేషన్ వెలువడి ప్రస్తుతం సిపిఎస్ లో ఉన్న ఉద్యోగులను వెంటనే ఓ పి ఎస్ లోనికి తీసుకొని రావాలి,వీటితో పాటు మిగత 64 డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ గజ్జల రాంకిషన్,జేఏసీ కన్వీనర్ ఫణి కుమార్,ట్రేసా రాష్ట్ర అధ్యక్షులు రియాజుద్దీన్,జేఏసీ నాయకులు టి ఎస్ యు టి ఎఫ్ అధ్యక్షులు తాటికాయల కుమార్,డి టి ఎఫ్ మహేందర్ రెడ్డి, పి ఆర్ టి యు టి జి అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, ఎస్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు మధుమయ క్లాస్ 4 అధ్యక్షులు సాంబయ్య,టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం,వరంగల్ సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్,పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ధర్మరాజు,రిటైర్డ్ టీచర్స్ వరంగల్ జిల్లా కదారి భోగేశ్వర్,సారంగపాణి,కోశాధికారి పాలకుర్తి సదానందం,రిటైర్డ్ పెన్షనర్ల అధ్యక్షులు కడారి భోగేశ్వర్,వ్యవసాయ మార్కెట్ పెన్షనర్ల అధ్యక్షులు నాగపురి సారంగపాణి,పి ఆర్ టి యు టి జి జనరేట్ సెక్రెటరీయల్ ఈశ్వర్,టి ఎస్ యు టి ఎఫ్ జనరల్ సెక్రెటరీ సి సుజన్ ప్రసాదరావు,డి టి ఎఫ్ జనరల్ సెక్రెటరీ రాంరెడ్డి,నర్సింహులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా గంగసాని తిరుమలరెడ్డి నగర్,న్యూశాయంపేట మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యులు సిరబోయిన కరుణాకర్,31వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మామిండ్ల సురేష్ హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు కార్మికుల హక్కులు,సంక్షేమం,సమాన వేతనాల కోసం కార్మికుల పోరాటాల ప్రాముఖ్యతను వివరించారు.అదేవిధంగా జిల్లా సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశబోయిన శ్రీనివాస్ పాల్గొని కార్మిక సంఘాల ఐక్యత అవసరాన్ని ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో గంగసాని తిరుమలరెడ్డి నగర్ కమిటీ సభ్యులు కందిమళ్ళ సునీత,బానోతు లక్ష్మణ్,ఈశ్వరాచారి,బీఆర్ కార్యదర్శి గుమ్మడిరాజు యాదగిరి,అలాగే కమిటీ సభ్యులు నర్రా నరేష్,అద్దంకి నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా,కార్మికుల ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని నాయకులు పిలుపునిచ్చారు.

# జనాగ్రహ సభను విజయవంతం చేద్దాం

**• 7000 కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్‌గా మోడీ శంకుస్థాపన • సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ • కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న జనాగ్రహ సభను విజయవంతం చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన కొనసాగనుందని,వర్చువల్ గా రూపాయలు 7,000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో సుమారు రెండు లక్షల 50 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.మహిళల అభ్యున్నతి కోసం పార్లమెంటులో మహిళా బిల్లు భారత ప్రధానమంత్రి ఆధ్వర్యంలో ప్రవేశపెడితే కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాలు అడ్డుకొని మహిళలపై తమ వైఖరిని చాటారని తెలిపారు.మహిళా బిల్ పాస్ అయితే మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత లభించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడేదన్నారు.మహిళా బిల్లును అడ్డుకోవడంతో కాంగ్రెస్ పార్టీ వాటి అనుబంధ సంఘాల పైన మహిళలు అగ్రహంగా ఉన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు,మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున కేంద్రం నుండి నిధులు వస్తుంటే రేవంత్ రెడ్డి కేంద్రం తెలంగాణకు ఏం చేసింది అనడం విడ్డూరంగా ఉందన్నారు. వరంగల్ నుండి పెద్ద సంఖ్యలో జనగ్రహ సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,వన్నాల శ్రీరాములు,రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ,కుసుమ సతీష్, ఆరుట్ల దశమంత్ రెడ్డి,తిరుపతిరెడ్డి,చాడ శ్రీనివాసరెడ్డి,బన్నా ప్రభాకర్,ఎడ్ల అశోక్ రెడ్డి,రానా ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమైతేనే నాయకులకు గుర్తింపు: మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**తొలి అక్షరం /మేడిపల్లి/ మే01:** రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రతినిత్యం ప్రజలతో ఉండి వారితో మమేకమవ్వాలని అప్పుడే వారికి గుర్తింపు లభిస్తుందని మల్కాజ్గిరి ఎంపీ బిజెపి నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. ఈ నెల 10వ తారీఖున జరగనున్న ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ జనాగ్రహ సమావేశానికి సన్నాహకంగా మేడిపల్లిలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విశేషమైన ప్రజాధరణ ఉందని, దేశంలో ఏ మూలకు వెళ్లిన మోడీని ఇష్టపడని వ్యక్తి ఉండరని అన్నారు. ప్రతి కార్యకర్త ఆయన బాటలో నడుస్తూ ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలని సూచించారు. బిజెపి కార్యకర్తలు స్వలాభం కోసం కాకుండా దేశం కోసం ధర్మం కోసం సమాజ బాగు కోసం పనిచేస్తారని ఈ విషయాన్ని గడపగడపకు చేరవేయాలని అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి కార్యకర్త తమ పరిధిలో ఉన్న ఇంటింటికి వెళ్లాలని, మోదీ సమావేశం గురించి వారికి వివరించి ప్రతి ఒక్కరూ సభకు వచ్చేలా ఆహ్వానించాలని సూచించారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న ఈ సమావేశానికి వచ్చే ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని కార్యకర్తలు ప్రజల బాధ్యత తీసుకొని వారికి అండగా నిలవాలని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పవన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మహేష్ శ్రీనివాస్ గుప్తా తో పాటు బోడుప్పల్ చెంగిచెర్ల పీర్జాదిగూడ మేడిపల్లి డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాల్యం భారం కాకూడదు: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 1:** బాల్య జీవితాన్ని భారం అనుకోకూడదని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఊయల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరిష్,ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి శిరీషలు మాట్లాడుతూ కన్న పిల్లలను పెంచి పోషించలేని వారు, వద్దనుకునే వారు చెత్త కుప్పల్లో, చెట్ల పొదల్లో వేయకూడదని ప్రభుత్వానికి అప్పగించడం ద్వారా చట్టబద్ధంగా దత్తత ఇస్తామని అలాంటి వారు ఎవరైనా ఉంటే ఏర్పాటు చేసిన ఊయల లో వేయాలని, వారి వివరాలు బహిర్గతం చేయమని తెలియజేశారు. దత్తతపై అవగాహన కల్పించేందుకు గాను ఐడిఓసి కలెక్టరేట్ నందు దత్తత సహాయ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.ప్రతి సోమవారం జరిగే ప్రజా వాణి రోజున కలెక్టరేట్ ప్రాంగణానికి వచ్చే ప్రజలకు హెల్ప్ డెస్క్ ద్వారా దత్తత ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారం అవసరమైన పత్రాలను ప్రభుత్వ మార్గదర్శకాలు వంటి అంశాల సమాచారం కోసం ప్రజలకు ఉపయోగపడేలా దత్తత సహాయక కేంద్రం ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే అంతర్జాతీయ దత్తత, విదేశీ దత్తత, బంధువుల నుంచి తీసుకున్నటువంటి దత్తత గురించి, పిల్లలను దత్తత తీసుకోవాలనే దంపతులకు సరైన విధానం నియమాలను నమోదు ప్రక్రియ గురించి వాత్సల్య పోర్టల్ www.missionvastalya. wwd.gov .in ద్వారా పిల్లల అడాప్షన్ ప్రక్రియను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని. అక్రమ దత్తతను తీసుకున్నపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని,తెలియజేశారు. తదనంతరం దత్తత పోస్టర్లను ఆవిష్కరించారు. చైల్డ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా (42 )ప్రశ్నలతో కూడిన వివరాలను సేకరించి (7) మంది పిల్లలకు వివిధ అంశాలలో స్క్రీనింగ్ (వైద్య పరీక్షలు) నిర్వహించామని తెలిపారు.ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే అన్ని విభాగాలు పిల్లలు వృద్దులు మహిళలు సీనియర్ సిటిజన్స్ వారికి కేటాయించిన సంక్షేమం గురించి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించి సేవలు అందించాలని కోరారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి శిరీష ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ జగదీష్ ,బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, డీసీపీఓ కమలాకర్ ,బాలల సంరక్షణ అధికారులు నరేష్, వీరన్న, చైల్డ్ కోఆర్డినేటర్ వెంకటేష్ ,రమేష్ వెంకన్న , సరోజ,ఆమని కళ్యాణి,అనిల్,సాయి ,ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే కార్మికుల హక్కులకు రక్షణ

**మేడే స్ఫూర్తి తో కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి....**

**కౌసల్య దేవిపల్లి లో తాపీ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు**



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 1:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కౌసల్య దేవి పల్లి గ్రామంలో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాపీ యూనియన్ అధ్యక్షులు ఏర్పుల విజాకర్, గ్రామ సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు కార్మికుల హక్కులు సంక్షేమం సమాన వేతనాల కోసం కార్మికుల పోరాటాల ప్రాముఖ్యతను వివరించారు అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ ప్రతి సభ్యుడు లేబర్ కార్డు చాలా అవసరమని ఎవరైనా సభ్యులు లేబర్ కార్డు తీసుకొని వారు ఉంటే మండల ఎంపీడీవో, ఎమ్మార్వో ఆఫీస్ లో,ఆన్లైన్ సెంటర్లో అప్లై చేసుకొని కార్డు తీసుకోవాలని వారు సభ్యులకు పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ సరిత– శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ఏర్పుల కళ్యాణి– హరీష్ యూనియన్ సభ్యులు వీరబాబు, కొమురయ్య సుబ్బారావు, అందే యాకయ్య, కొత్త యాకన్న ఏర్పులవీరన్న,శ్రీరాములు, సుధాకర్,రవి, రామచంద్రు ఆరోగ్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేవి మాయమాటలే?

**- రైతులకు ఒరిగింది శూన్యం!**
**- నెక్కొండలో బిఆర్ఎస్ నాయకుల ధ్వజం.**
**- సన్మానం పేరుతో ఎమ్మెల్యే తీరుపై ఎద్దేవా.**
**- మాట తప్పిన ఎమ్మెల్యే.**



**తొలి అక్షరం/ నెక్కొండ మే 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాలుగు రోజుల క్రితం మార్కెట్‌ను సందర్శించి, కలెక్టర్‌తో మాట్లాడానని, రెండు రోజుల్లో కాంటాలు పూర్తి చేసి మార్కెట్ ఖాళీ చేయిస్తానని హామీ ఇచ్చారు. కానీ ఐదు రోజులు గడుస్తున్నా పరిస్థితి మారలేదు. **రైతుల ఇబ్బందులు:** కాంటాలు జరగకపోవడంతో రైతులు మార్కెట్ యార్డులోనే పడిగాపులు కాస్తున్నారు. అకాల వర్షాల భయంతో ఆందోళన చెందుతున్నారు. **గన్ని బ్యాగుల భారం:** ప్రభుత్వం సరఫరా చేయాల్సిన గన్ని బ్యాగులు రాకపోవడంతో, రైతులు తమ సొంత డబ్బులతో వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఆ డబ్బులు అకౌంట్లలో పడతాయని చెప్పినా ఇప్పటికీ జమ కాలేదు. **ఎమ్మెల్యేపై వ్యంగ్యాస్త్రాలు:** "రెండు రోజుల్లో కొంటానని చెప్పి మాట తప్పినందుకు.. ఎమ్మెల్యే ని అంబేద్కర్ సెంటర్లో ఘనంగా సన్మానం చేయాలి" అంటూ నాయకులు ఎద్దేవా చేశారు. **బెదిరింపు ధోరణి:** సమస్యలు అడుగుతున్న రైతులను ఎమ్మెల్యే పట్టించుకోకపోగా, వారిపై బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. **పోలీసుల బందోబస్తు:** నలుగురు ఎస్సైల కాపలా మధ్య రైతుల దగ్గరకు రావడం ఎమ్మెల్యే చేతకానితనమని, రైతులపై నిజమైన ప్రేమ ఉంటే వెంటనే కాంటాలు మొదలుపెట్టించాలని డిమాండ్ చేశారు. **నేతల హెచ్చరిక:** తక్షణమే కొనుగోళ్లు పూర్తి చేసి, గన్ని బ్యాగుల డబ్బులు రైతుల ఖాతాల్లో వేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,నాయకులు కారింగుల సురేష్ గౌడ్,వాగ్య నాయక్,
పొడిశెట్టి సత్యం,ఈదునూరి వెంకన్న,దేవానబోయిన విరభద్రం,మాజీ సర్పంచ్ లు మారంపల్లి కొమ్మాలు,బల్ల వెంకన్న,మాజీ ఎంపీటీసీ లింగ్య నాయక్,మాతంగి రాజు,ఊళ్లేరావు ప్రభాకర్, మాతంగి కిషోర్,ఒగ్గు వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# కార్మికులు గాయపడటం అత్యంత బాధాకరం: దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మే 1:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి శివారు లోని లినోచ్ ఫార్మా లో రియాక్టర్ పేలిన ఘటన లో 9 మంది కార్మికులు గాయపడ్డారు వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది ఈ ఘటన తెలిసిన వెంటనే లితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఘటనాస్థలికి పోయి కంపెనీ మొత్తం సందర్శించి ప్రమాద వివరాలు తెలుసుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లికార్మికుల హక్కుల కోసం పోరాడే రోజు మేడే రోజునే ఈ ప్రమాదం జరగటం అత్యంత బాధాకరంలిఅని ప్రమాద లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఫార్మా కంపెనీలు చర్యలు తీసుకోవాలని మేడే రోజు సెలవు ఇవ్వకుండా కార్మికుల చేత పని చేయించుకోవడం ఎందని తెలిపినదైద రవీందర్ - తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమల వీరేశం యాదవ్ , క్రిష్ణయ్య , మామిడి వీరస్వామి , శ్రీను , బోయపల్లి వెంకన్న , సతీష్ తదితరులు పాల్గొన్నారు

# నెక్కొండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో మేడే జెండా ఆవిష్కరణ



**తొలి అక్షరం/నెక్కొండ మే 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో మేడే సందర్భంగా పెయింటర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఈదునూరి అనిల్ జెండా ఆవిష్కరించగా ముఖ్య అతిథులుగా ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుల కందిక చెన్నకేశవులు ఎం ఆర్ పి ఎస్ టి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఈదునూరి యాకయ్య పాల్గొని మాట్లాడుతూ శ్రమయే నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది. శ్రమజీవుల జీవితాలు అభివృద్ధి మయం కావాలని. ప్రతి కార్మికుడి జీవితంలో వెలుగులు వీరెజమ్మలని. శ్రమనే నమ్ముకుని జీవిస్తున్న ప్రతి ఒక్క కార్మికుడికి మే డే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కందిక ఉమా వెంకన్న, సీనియర్ పెయింటర్స్ దంతాల యాకయ్య, దంతాల శ్యామ్ , లైసెటి వినయ్, కందిక అశోక్ టీఎస్ జిల్లా అధ్యక్షులు వడ్డూరి కుమార్, మేస్త్రీ సింగం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సాక్షి విలేఖరి పుట్టినరోజు వేడుకలు

**• బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య**



**తొలి అక్షరం/నెక్కొండ మే 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాక్షి పత్రిక విలేకరి కూడికల సుధాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,నాయకులు కారింగుల సురేష్ గౌడ్,వాగ్య నాయక్,పొడిశెట్టి సత్యం,ఈదునూరి వెంకన్న,దేవానబోయిన విరభద్రం,మాజీ సర్పంచ్ లు మారంపల్లి కొమ్మాలు,బల్ల వెంకన్న,మాజీ ఎంపీటీసీ లింగ్య నాయక్,మాతంగి రాజు,ఊళ్లేరావు ప్రభాకర్,మాతంగి కిషోర్,ఒగ్గు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులపై దాడి ఆపాలి నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించాలి

**• ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి • 140వ మే డే సభలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఘాటు విమర్శలు • 8 గంటల పని హక్కును 12 గంటల దిశగా మలుస్తున్న లేబర్ కోడ్‌లు • కార్పొరేట్ అనుకూల విధానాలతో ప్రజలపై ఆర్థిక భారాలు పెరిగినట్టు ఆరోపణ • మహిళా రిజర్వేషన్ల అమలులో కేంద్రంపై విమర్శలు • మే డే స్ఫూర్తితో పోరాటాలకు కార్మిక వర్గానికి పిలుపు**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 1:** హైదరాబాద్ పరిధిలోని హైదర్ నగర్ అంబేద్కర్ సెంటర్‌లో ఎంసీపీఐ(యు) హైదర్ నగర్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 140వ మే డే సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, కార్మిక వర్గానికి మరియు భారత ప్రజానీకానికి ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం గత 12 సంవత్సరాల పాలనలో కార్మిక హక్కులను బలహీనపరిచే విధంగా అనేక చట్ట సవరణలు చేపట్టిందని విమర్శించారు. ఎన్నో సంవత్సరాల పోరాటాల ఫలితంగా సాధించిన కార్మిక చట్టాలను తొలగించి, కార్మికులను 12 గంటల పని విధానానికి నెట్టేలా ఈ లేబర్ కోడ్‌లు రూపొందించబడినట్టు ఆరోపించారు. చికాగోలో జరిగిన చారిత్రాత్మక మే డే పోరాట స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న 8 గంటల పని విధానాన్ని దెబ్బతీసే చర్యలుగా ఈ మార్పులను పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా పనిచేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచిందని, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలపై ఆర్థిక భారం పెరిగిందని విమర్శించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి, వాటి అమలులో నిర్లక్ష్యం చూపుతున్నారని, మహిళా శక్తిని అణగదొక్కుతున్నారని అన్నారు. ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిన పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు ప్రశ్నిస్తే అణిచివేతకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సమస్యలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటి పరిష్కారానికి శ్రామిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సభకు శ్రీధర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ కన్వీనర్ ఇక్రాన్ షేక్, ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్ కుమార్, ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్, యూపీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షుడు మైదం శెట్టి రమేష్, ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి, ఏఐఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఏ పుష్ప ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తాండ్ర కళావతి, వి తుకారాం నాయక్, ఇస్లావత్ దశరథ్ నాయక్, కర్ర దానయ్య, శివాని నర్సింహా, విమల, జి లలిత, మధుసూదన్, భూసాని రవి, అరుణ, ఇషాక్‌తో పాటు హైదర్ నగర్ డివిజన్‌కు చెందిన స్థానికులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అజ్మీర మంజీనాయక్ తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభం

**• సర్పంచ్ మాలోతు వెంకట్ నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ మే 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్యా నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధి మామిడి తోట తండా లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ భద్రకాళి మినరల్ వాటర్ ప్లాంట్ ను సర్పంచ్ మాలోత్.వెంకట్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోతు. శివలాల్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మాలోతు వెంకన్న మరియు బి ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు ప్రవీణ్, మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ నాయక్,మాలోతు రమేష్, మాలోతు దేవేందర్ నాయక్, హర్యావత్ సందీప్ మాలోతు. వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహిద్దాం




**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు**




**తొలి అక్షరం/షాద్ నగర్,మే 01:** 141వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే నేడు. 1886 మే 1వ తేదీన చికాగో నగరంలో జరిగిన కార్మిక వర్గ పోరాటంపై విచక్షణ రహితంగా పెట్టుబడిదారీ వర్గం జరిపిన కాల్పుల్లో 5వేల మందికి పైగా కార్మికులు ప్రాణాలర్పించారు. దాని గుర్తుగానే నేటికీ ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటాం అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు అన్నారు ఈరోజు షాద్నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగిన మేడ ఉత్సవాలు కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం. 44 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికవర్గాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని ఎన్నికల్లో ఒక మాట, ఎన్నికల తర్వాత ఒక మాట మారుస్తుందని. ఇదేనా ప్రజాస్వామ్యం అంటే? అని అడుగుతున్నాం. మే 1వ తేదీ స్ఫూర్తితో ప్రపంచ పోరాటాలతో పాటు మన దేశంలో కూడా అనేక పోరాటాలు జరిగాయి. వామపక్ష పార్టీ సంఘాలు తప్ప ఏ సంఘాలు కూడా కార్మిక చట్టాలు కట్టుబడి లేవు. వచ్చే కార్మికులు కూడా ప్రలోభాలకో, భయానికో, భక్తికో, బూర్జువా పార్టీలకు సంబంధించిన కార్మిక వర్గ సంఘాలలో ఉంటున్నారు. అంటే కార్మిక వర్గాన్ని నష్టపరచాలని ఆలోచిస్తూ ఉన్న సంఘాలకు తగిన బుద్ధి చెప్పాలి. కార్మిక వర్గం పక్షాన నిలబడే వామపక్ష సంఘాలను, అలాగే సీఐటీయూ తదితర సోదర సంఘాలను ఆదరించండి. కార్మికవర్గ చైతన్యంతో ప్రభుత్వాలను నిర్బంధించండి. ఈ ప్రభుత్వాలపై మన కుటుంబాలు మన మీద ఆధారపడి జీవించే వారందరికి చైతన్యం కలిగించండి. ఎన్నికల్లో వారిని ఓడించకపోతే నిరంతరం మనకు కష్టాలు తప్పవు. మన చట్టాలను కాపాడుకుంటూనే అనుకూలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. అనుకూలమైన ప్రభుత్వం అంటే బూర్జువా పార్టీలు కావు వాళ్లు మాటలు మార్చే ప్రభుత్వాలు అబద్దాలు చెప్పే ప్రభుత్వాలు. అందుకోసం వామపక్ష పార్టీలను ఎన్నుకోవాలని మేడే సందర్భంగా కార్మికవర్గానికి విన్నవిస్తున్నా అని వారు అన్నారు కార్యక్రమంల యుటిఎఫ్ సీనియర్ నాయకులు వెంకటరమణ జిల్లా కార్యదర్శి నరసింహులు. వెంకటయ్య శివారెడ్డి బిజిలి సత్యం రవికుమార్ రాములు బాలయ్య హునియా నాయక్ మున్సిపల్ యూనియన్ అధ్యక్ష యాదయ్య రాజు వెంకటయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హెచ్ రాములు కె రాములు పాండు నాయక్ హమాలీ సంఘం నాయకులు శ్రీను రవి గ్రానైట్స్ టైల్స్ సంఘం నాయకులు జవహర్ పర్వతా లు శ్రీనివాస్ సమీర్ సిపిఎం పార్టీ నాయకులు బాలరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమ వెలకట్టలేనిది: శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 1:** కార్మికుల శ్రమకు వెలకట్ట లేనిదని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ అన్నారు. మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్, పురపాలక సంఘ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ లు మాట్లాడుతూ కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు లేకుండా ప్రపంచం ముందుకు సాగదని, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్మికులను ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్నచూపు చూడకూడదని, ప్రతి కార్మికుడు ఒక గొప్ప యోధుడని, కష్టపడి జీవించే వ్యక్తి అని తెలిపారు. అలాగే ఆర్టీసీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ చేసిన మేలు గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని సూచించారు.కౌన్సిలర్లు రాజు , లావణ్య చరణ్, దిలీప్ , ప్రవీణ్, సరిత , భాస్కర్, అరుణ, వేణు, ఆర్టీసీ సిబ్బంది, డిపో మేనేజర్ పాల్గొన్నారు.

# నెల్లికుదురులో ఘనంగా మేడే వేడుకలు

**గ్రామపంచాయతీ సిబ్బంది ఐక్యంగా జెండా ఆవిష్కరణ**

**సిఐటియు ఆధ్వర్యంలో మొదటిసారి గ్రామపంచాయతీ ఉద్యోగుల సమిష్టి కార్యక్రమం**

**కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని బొల్లం ఎల్లయ్య**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 1:** నెల్లికుదురు మండలంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండలంలోని గ్రామపంచాయతీ సిబ్బంది మొదటిసారిగా ఐక్యంగా చేరి కార్మిక దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకుడు బొల్లం ఎల్లయ్య మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదని, కార్మిక వర్గం కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడతామని స్పష్టం చేశారు.గ్రామపంచాయతీ సిబ్బంది తమ సమస్యలు, హక్కుల కోసం ఐక్యంగా నిలబడితేనే విజయాలు సాధ్యమవుతాయని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. మేడే వేడుకలు కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మిక నాయకులు పాల్గొని కార్మిక హక్కుల సాధనకు కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# ఈ మే డే స్ఫూర్తితో , అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కార్మికుల హక్కులకై ఉద్యమిద్దాం


**పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 01:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ కార్మిక సంక్షేమ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూడ. తెలంగాణ శ్రామిక జన ప్రజానికానికి 140 వ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక వర్గానికి అన్యాయం చేస్తున్నారని, యాజమాన్యాలకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటున్నారని మండి పడ్డారు. ఈ చర్యలను సంఘాలకు అతీతంగా వ్యతిరేకించాలని , వాటి రద్దు కోసం ఉమ్మడి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మే డే స్ఫూర్తి తో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్వప్రయోజనాల కోసం సంఘాల పేరుతో రాజకీయాలు చేసే వారి పట్ల కార్మిక వర్గం జాగృతంగా ఉండాలని కోరారు. కార్మిక సంక్షేమ సంఘం నాయకులు రాఘవేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, కుమార్, శ్రీనివాస్, రమేష్ నాయక్, ఆంజనేయులు, నరసింలు చంద్రాయుడు, లింగం, రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు



# పంతులమ్మని ఊరి ఆడ బిడ్డగా ఆదరించిన సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్




**తొలి అక్షరం/షాద్ నగర్, మే01:** ఫరూక్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ గారు గ్రామ పంచాయతీ ఎన్నికలలో మన ఊరి ఆడ పిల్లలు వివాహానికి నా వంతు సహాయంగా 5016/- అక్షరాల ఐదువేల పదహారు రూపాయలు. ఇస్తానని ఒప్పుకోనగా ""సర్పంచ్ ఆర్థిక సహాయ కళ్యాణ చేయూత "" అనే పథకం పేరుతో ప్రతి ఆడబిడ్డకు అందిస్తుండగా తన గ్రామ పంచాయతీలో నీ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న అనూష మేడం వివాహం ఈ బుధవారం మహేశ్వరం మండలం, పెద్దపులి నాగారం లోనీ ఎం ఎం గార్డెన్ లో జరగగా ఈ వేడుకలో పాల్గొని తన ఊరిలో పని చేస్తున్న పంతులమ్మ తన ఊరి ఆడ బిడ్డగానే అని ఆదరించి తనకి తన సొంత నిధులతో 5016/- రూపాయల చెక్ అందించడం జరిగినది. ఇది చూసిన వారందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, వార్డు సభ్యులు సరిత కిషన్ యువకులు మంగులాల్, ప్రకాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మేడే సంబరాల్లో కళా జాతర హైదర్ నగర్ అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహణ

**తెలంగాణ సాంప్రదాయ కళా సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు**

**రాజశ్రీ గాయని ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు**

**కార్మికుల చెమటే దేశానికి శక్తి" రాజశ్రీ గాయని ఘాటైన సందేశం**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 1:** మేడే 147వ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలోని హైదర్ నగర్ అంబేద్కర్ సెంటర్‌లో సాంప్రదాయ కళా వైభవంతో కూడిన ఆటపాటల సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు తెలంగాణ సాంప్రదాయ కళా సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు, ఇండియన్ ఫిల్మ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ అసోసియేట్ డైరెక్టర్ (ఐ.మెం. 421/2022), తెలంగాణ మూవ్‌మెంట్ రైట్స్ జాయింట్ ఫోరం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అయిన రాజశ్రీ గాయని ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా రాజశ్రీ గాయని మాట్లాడుతూ, "కార్మికుల చెమటతోనే సమాజం ముందుకు సాగుతోంది. వారి కష్టం లేకుండా అభివృద్ధి అనే పదం అర్థం కాదు. కార్మికుల హక్కులు కేవలం పత్రాల్లో కాకుండా, ప్రతి కర్మాగారంలో, ప్రతి పని ప్రదేశంలో అమలు కావాలి" అంటూ ఘాటుగా స్పందించారు. మేడే పోరాటాల స్ఫూర్తిని మరువకూడదని, యువత కార్మిక హక్కుల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక కళాకారులు ప్రదర్శించిన జానపద గీతాలు, నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను అలరించాయి. ప్రతి ప్రదర్శనలో కార్మికుల జీవన సత్యాలు, వారి పోరాట గాథలు ప్రతిబింబించాయి.ఈ వేడుకల నిర్వహణలో తెలంగాణ సాంప్రదాయ కళా సంస్థ సభ్యులు, స్థానిక కళాకారులు, యువత కీలక పాత్ర పోషించారు. కార్యక్రమం చివరలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి చైతన్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు.

# పేదింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ దేహం:భూక్యా మురళి నాయక్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మే 1:** పేదింటికల నెరవేర్చడమే ప్రభుత్వ దేహమని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. శుక్రవారం పురపాలక సంఘ పరిధిలోని జమాల్లపల్లిలో ఇందిరమ్మ ఇళ్లలను పురపాలక సంఘ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే లిడాక్టర్ భూక్యా మురళీ నాయక్‌లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ లిగుగులోత్ జ్యోతి రమేష్‌లి హాజరై, లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అందుతున్న ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజా ప్రయోజనాలే పరమావధిగా సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 2వ వార్డు కౌన్సిలర్ లిశివలివార్డ్ కౌన్సిలర్లు రాజు, లావణ్య చరణ్ మాధవి శ్రీనివాస్ హైమ నీరుతి పార్వతి భాస్కర్ ధనలక్ష్మి ప్రవీణ్ సరిత ఐశ్వర్య అరుణ లబ్ధిదారులు, వార్డు ప్రజలు పార్టీ ముఖ్య నాయకులు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**● రాష్ట్ర మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ రామోజీ ఇమ్మానుయేల్**




**తొలి అక్షరం/ప్రొద్దుటూరు మే 01:** ప్రొద్దుటూరు పట్టణంలో మేడే పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉన్న పోస్ట్ ఆఫీస్ ఎదురుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ రామోజీ ఇమ్మానుయేల్ పాల్గొని ఆవిష్కరించడం జరిగినది.అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరారు. పట్టణ అధ్యక్షులు ఎన్.బి సాగర్ 8 గంటల పని దినాల్ని రద్దుచేసి 12 గంటల పని దినాల్ని అమలు చేయడం కోసం లేబర్ కోడ్ లను తీసుకురావడం దారుణమని విమర్శించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి దప్పెల్ల దేవదాసు కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఉల్లి కిరణ్ రాష్ట్ర మాలమహానాడు యువజన కార్యదర్శి మేరేంద్ర బాబు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు

**- వై జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి**



**తొలి అక్షరం/సింహాద్రిపురం మే 01:** పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నంద్యాలంపల్లి కు చెందిన వై జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎర్ర నాగు శ్రీధర్ రెడ్డి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించారన్నారు.త్వరలోనే ప్రతి పాఠశాలలోని ప్రథమ, ద్వితీయ,తృతీయ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేస్తామన్నారు.ఈ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

# సిద్ధవటంలో ఘనంగా మే డే

**- కార్మిక హక్కుల కోసం పోరాడాలని పిలుపు**



**తొలి అక్షరం/సిద్ధవటం మే 01:-**మే డే సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన సిద్ధవటం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భవనాసి వెంకటపతి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ, శ్రమ దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా కార్మికుల బతుకులు మారలేదని, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ప్రజా దర్బార్



**తొలి అక్షరం/ప్రొద్దుటూరు మే 01:-**ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నేటి ఉదయం 10:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని, ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశమని, ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నామన్నారు. ప్రజా దర్బార్ నందు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ని స్వయంగా కలవడానికి వచ్చే ప్రజలు వారి ఆధార్ కార్డును మరియు రేషన్ కార్డును తీసుకొనిరావల్సిందిగా కోరుచున్నామని పార్టీ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

# రాజోలు ఆణిముత్యం డాక్టర్ నేలపోగుల భూమిక

**● ఎంబిబిఎస్ పట్టా అందుకున్న భూమికకు గ్రామ ప్రజలు ప్రశంసలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే1:** రాజోలు గ్రామ నివాసి నేల పోగుల దుర్గయ్య( స్కూల్ అసిస్టెంట్ హిందీ) వీరి కూతురు. నేల పోగుల భూమిక శ్రీ ఎం .బి. బి. ఎస్ పూర్తిచేసుకుని పట్టా అందుకున్న శుభ సందర్భంగా రాజోలు గ్రామ ప్రజలందరి తరపున హార్థిక శుభాకాంక్షలు అలాగే వైద్య విద్యలో కూడా పీజీ పూర్తిచేసి సమాజానికి మరియు మన గ్రామానికి అనేకమంది పేద ప్రజలందరికీ సేవ చేయాలని భవిష్యత్తులో అనేక ఉన్నతమైన పదవులు పొందాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేను పుట్టిన ఊరు బయ్యారం కానీ నా తల్లిదండ్రులు నా చిన్నతనములోని మరణించినారు తర్వాత మా అక్క బావ తక్కెళ్ళపల్లి. బాలరాజు, గట్టమ్మ ల సంరక్షణలో చిన్నతనము నుండి ఎన్నో కష్టాలను, ఒడిదుడుకులను ఎదుర్కొని చిన్నతనము నుండే చదువు అంటే అమోఘమైన ప్రేమ ఆ ఆ ప్రేమే, ఆ కృషి, ఆ పట్టుదలే ఈరోజు నన్ను ఈ స్థాయికి నిలబెట్టాయని గర్వంగా దుర్గయ్య వివరించారు నాకు ఇద్దరు పిల్లలు ఒక బాబు ఒక పాప మా బాబు ఇంజనీరింగ్ కంప్లీట్ అయింది అమెరికాకు వెళ్ళాడు తర్వాత పాప ఎంబీబీఎస్ పూర్తయింది నేను కన్న కలలు నా ఇద్దరు పిల్లలు నెరవేరుస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా, గర్వంగా ఉంది నా తల్లిదండ్రుల ప్రేమను నేను ఎలాగ పొందలేకపోయాను అని నా ఇద్దరు పిల్లలకు చిన్నప్పటినుండి చదువు పట్ల ఆసక్తి కొనసాగేలా వారిద్దరికీ విద్యాభ్యాసం దగ్గరుండి జరిపించాను మా బాబు మా పాప ఇరువురు కూడా చిన్నప్పటినుండే చదువులో ముందుండేవారు వారి కృషి పట్టుదల చూసి నేను ఎంతో గర్వంగా, హ్యాపీగా సంతోషపడుతున్నాను నేను ఇవాళ ఈ స్థాయికి రావడానికి నాకు చిన్ననాటి నుంచి విద్యాబుద్ధులు నేర్పించి ఒక ప్రభుత్వ ఉద్యోగిగా నిలబడేలా చేసిన జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పునర్జన్మనిచ్చిన మా అక్క బావలకు నాకు సహకరించిన రాజోలు గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

# సహాయ వృద్ధాశ్రమంలో ఘనంగా మే డే వేడుకలు... వృద్ధుల ఆనందోత్సాహం

**● మియాపూర్ సమీపంలో డాక్టర్ రఘు ఆధ్వర్యంలో 47వ మే డే ఉత్సవాల నిర్వహణ**

**● కార్మిక హక్కులపై చైతన్యం... వృద్ధుల ఐక్యత సందేశం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 1:** హైదరాబాద్ నగరంలోని మియాపూర్ సమీపంలో ఉన్న సహాయ వృద్ధాశ్రమంలో మే డే 47వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ రఘు ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా జరిగింది. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు, ఆశ్రమ కుటుంబ సభ్యులు కలిసి ఈ వేడుకలను ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమం సందర్భంగా వృద్ధులు పాటలు పాడుతూ, తమ అనుభవాలను పంచుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మే డే ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ కార్మికుల హక్కులు, సమానత్వం, ఐక్యత గురించి పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, “మే డే అనేది కార్మికుల గౌరవానికి ప్రతీక. ప్రతి ఒక్కరూ తమ హక్కుల కోసం పోరాడాలి, సమాజం కూడా వారికి అండగా నిలవాలి” అని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, వారిని గౌరవించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. చివరగా ఆయన మాట్లాడుతూ, “ఆధార్ కార్డు ఉంటేనే మీకు ఉద్యోగ అవకాశాలు ఇక్కడ దొరుకుతాయిడ మా దగ్గర ఉద్యోగం కూడా కల్పిస్తాం” అని తెలిపారు.

# సహస్ర రియల్ ఎస్టేట్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

**దాదాపు రూ.70 లక్షల నష్టం వాటినిందని అంచనా**

**విలువైన డాక్యుమెంట్లు, సోఫా సెట్లు, ఎల్ఈడి స్క్రీన్, ఫర్నిచర్ , లాప్టాప్,అగ్నికి ఆహుతి**

**అడుగు అడుగున దురదృష్టం వెంటాడుతుందని పాత్లవత్ సంతోష్ ఆవేదన**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 01:** చటాన్‌పల్లి సమీపంలో కేకే ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న సహస్ర రియల్ ఎస్టేట్ కార్యాలయం అగ్నిప్రమాదానికి గురై భారీ నష్టం సంభవించింది. బిఆర్ఎస్ యువ నేత పాతావత్ సంతు నాయక్‌కు చెందిన ఈ కార్యాలయం పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.70 లక్షల విలువైన కీలక డాక్యుమెంట్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయని సంతు నాయక్ తెలిపారు. కార్యాలయంలో ఉన్న సోఫా సెట్లు, ఎల్‌ఈడి స్క్రీన్, ఫర్నిచర్, లాప్టాప్ వంటి సామగ్రి కూడా అగ్నికి ఆహుతై భారీ నష్టం సంభవించింది. అగ్ని ప్రమాదానికి గల అసలు కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.



షార్ట్ సర్క్యూట్ కారణమా? లేక మరేదైనా అనుమానాస్పద పరిస్థితులా? అనే కోణాల్లో అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ఇటీవలే తన నివాసంలో చోరీ ఘటనతో నష్టపోయిన సంతు నాయక్‌కు, తాజాగా కార్యాలయం అగ్నికి ఆహుతి కావడం మరో పెద్ద దెబ్బగా మారింది. వరుసగా జరుగుతున్న ఈ ఘటనలతో ఆయన తీవ్ర మనోవేదనకు గురయ్యారు. దురదృష్టం అడుగడుగునా వెంటాడుతుంది అంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో తోటి వ్యాపారదారులు, స్నేహితులు సంతు నాయక్‌ను పరామర్శిస్తూ...ధైర్యంగా ఉండాలని, త్వరలోనే పరిస్థితులు సరిదిద్దుకుంటాయని హితవు పలుకుతున్నారు. నిస్వార్థంతో ఎన్నో సామాజిక సేవలు చేసిన వ్యక్తికి ఇలాంటి పరిస్థితి రావడం దారుణమని మరికొందరు సానుభూతి తెలుపుతున్నారు. తన సంపాదనలో సగభాగం సామాజిక సేవలు అందిస్తూ .... యువతకు మార్గదర్శక నిలిచిన సంతోష్ నాయక్ ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరమని తోటి మిత్రులు భావోద్వాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# మల్కాజిగిరి సీపీగా బాధ్యతలు చేపట్టిన లేడీ సింగం

**● మల్కాజిగిరి పోలీస్ బాస్‌గా బి.సుమతి ● కమిషనరేట్ చరిత్రలో తొలి మహిళా సీపీగా రికార్డు ● డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం..ట్రాఫిక్ కష్టాలకు చెక్ ● టెక్నాలజీయే ఆయుధంగా‘టిజి క్వెస్ట్’తో చెక్**







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే1:** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పగ్గాలను సీనియర్ ఐపీఎస్ అధికారిణి బి. సుమతి చేపట్టారు. శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించడంతో కమిషనరేట్ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ఈ పోస్టును చేపట్టిన మొట్టమొదటి మహిళా కమిషనర్‌గా ఆమె సరికొత్త రికార్డు సృష్టించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే తనదైన శైలిలో కార్యాచరణను ప్రకటించి, నేరస్తులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. **హైటెక్ పోలీసింగ్‌కు శ్రీకారం:** నేరాల నియంత్రణలో పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, అత్యాధునిక సాంకేతికతను జోడిస్తామని సీపీ స్పష్టం చేశారు. ముఖ్యంగా టిజి క్వెస్ట్ వంటి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వ్యవస్థల ద్వారా నిఘాను పటిష్టం చేయనున్నట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్ల ఆట కట్టించడంతో పాటు,టెక్నాలజీ ఆధారిత నేరాల విషయంలో రాజీ లేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. **డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం:** యువత భవిష్యత్తును చిదిమేస్తున్న మాదకద్రవ్యాల సరఫరాపై సుమతి తీవ్రంగా స్పందించారు. **జీరో టాలరెన్స్:** డ్రగ్స్ విక్రయించినా, వినియోగించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. **స్పెషల్ డ్రైవ్స్:** డ్రగ్స్ నెట్‌వర్క్‌ను కూల్చివేసేందుకు ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. **అవేర్నెస్:** యువత వ్యసనాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలల స్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. **ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి:** మల్కాజిగిరి వాసులను వేధిస్తున్న ప్రధాన సమస్య ట్రాఫిక్. దీనిపై స్పందిస్తూ, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. రద్దీ ప్రాంతాల్లో బాటిల్ నెక్స్ గుర్తించి, వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. **శాంతిభద్రతలే పరమావధి:** శాంతిభద్రతల పరిరక్షణ లో ఎక్కడా రాజీ పడబోం. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందించడమే నా లక్ష్యం. ప్రభుత్వం,డీజీపీ తనపై ఉంచిన నమ్మకాన్ని వంద శాతం నిలబెట్టుకుంటాను అని ఈ సందర్భంగా సీపీ సుమతి ధీమా వ్యక్తం చేశారు. తొలి మహిళా బాస్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె, తనదైన మార్క్ చూపిస్తారని మల్కాజిగిరి ప్రజలు ఆశిస్తున్నారు.

# సుజాత వరప్రసాద్ నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రముఖులు

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బార్క కృష్ణ, బిజెపి సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అంద అందే బాబయ్య**







**తొలి అక్షరం/షాద్ నగర్, మే 01:** ముచ్చపోతుల సుజాత & వరప్రసాద్ యాదవ్ సీఎస్కే కాలనీలో నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రముఖులు.... రాజకీయ నాయకులు, సామాజిక సేవకులు హాజరై సుజాతకు శుభాకాంక్షలు తెలియజేశారు. సుజాత కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానిం చి, కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో కొనసాగింది. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, సుజాత కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సూపర్ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు షాద్‌నగర్ ఇంచార్జ్ జయ శ్రీకాంత్ హాజరయ్యారు. అదేవిధంగా వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కాజా పాషా, బిజెపి సీనియర్ నేత అందే బాబయ్య, బీజేపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వంశీ కృష్ణ, బీజేవైఎం నేతలు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ సమాజ్ వాజ్ పార్టీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల, శ్రావణ్ రెడ్డి తదితరులు హాజరై వేడుకను మరింత వైభవంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... నూతన గృహప్రవేశంతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. సొంత ఇల్లు అనేది ప్రతి మనిషి జీవితంలో ఒక పెద్ద లక్ష్యం. ఎన్నో కష్టాలు, త్యాగాలు, పొదుపులతో నిర్మించుకున్న ఆ ఇల్లు కుటుంబానికి ఆనందం, భద్రతను అందిస్తుంది. సొంతింటి కల నెరవేరిన క్షణం జీవితంలో మధురమైన జ్ఞాపకంగా నిలుస్తుంది. ఇటుకలతో, సిమెంట్‌తో కట్టిన గోడలు మాత్రమే కాదు,.. ఆ ఇంటి ప్రతి మూలలో కుటుంబ సభ్యుల ఆశలు, ఆనందాలు, భావోద్వేగాలు దాగి ఉంటాయి. గృహప్రవేశం రోజున ఆ ఇంటి తలుపులు తెరుచుకోవడం అంటే కొత్త ఆశలకు నాంది పలికినట్టే. సొంత ఇల్లు కలగడం కుటుంబానికి స్థిరత్వాన్ని తీసుకురావడమే కాకుండా, సమాజంలో ఒక గుర్తింపును కూడా ఇస్తుంది. చిన్నచిన్న అడుగులతో ప్రారంభమైన ప్రయాణండ క్రమంగా పెద్ద విజయంగా మారి ఇంటి రూపంలో నిలుస్తుంది. ఈ సందర్భంగా పెద్దలు, ఆత్మీయులు ఆశీర్వదిస్తూడ ఆ ఇంటిలో నివసించే కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తారు. సొంతింటి కల నిజమవడం ప్రతి కుటుంబానికి ఆనందభరితమైన మైలురాయిగా నిలుస్తుంది.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**ఎక్లాస్ ఖాన్‌పేటలో ఆధ్యాత్మికోత్సాహం**

**వైభవంగా కొనసాగుతున్న నవమ బ్రహ్మోత్సవాలు**

**వేద మంత్రోచ్చారణల మధ్య వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం**



**తొలి అక్షరం/కేశంపేట, మే 01:** కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్‌పేట గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నవమ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతి యేటా అత్యంత వైభవంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలు ఈసారి కూడా భక్తి శ్రద్ధల నడుమ అద్భుతంగా జరుగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తూ ఉత్సవాలను శోభాయమానంగా నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కమనీయంగా, రమణీయంగా భక్తులను ఆకట్టుకునేలా జరిగింది. వేద పండి తుల మంత్రో చ్చారణల మధ్య జరిగిన ఈ పవిత్ర వేడుకలో గ్రామ స్తులు, పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తుల జయజయధ్వానాలతో ఆలయం మార్మోగింది. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. ఈ ఉత్సవాలు గ్రామ ప్రజల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, భక్తి భావాన్ని మరింత బలపరుస్తున్నాయి. మొత్తం కార్యక్రమం ఎంతో శ్రద్ధగా, వైభవంగా నిర్వహించబడుతూ భక్తుల ను ఆకట్టుకుంటోంది. ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలతో పాటు షాద్ నగర్ నియోజ కవర్గానికి చెందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ పీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ పీఎసీఎస్ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయి నాయకులు, కార్య కర్తలు,మీడియా మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

